# అభివృద్ధిలో సనత్‌నగర్ ఆదర్శం

● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ● అమీర్‌పేట్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభం ● బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు


సనత్‌నగర్ ఎస్‌ఆర్‌టీలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి తలసాని


మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

అమీర్‌పేట్, నవంబర్ 5 : అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా సనత్‌నగర్‌ను తీర్చిదిద్దుతున్నానని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో రూ. 1400 కోట్లకు పైగా నిధులు మౌలిక వసతుల కల్పనకు వెచ్చించినట్టు తెలిపారు. ఆదివారం ఉదయం సనత్‌నగర్ డివిజన్‌లోని ఎస్‌ఆర్‌టీ క్వార్టర్స్, శివాజీనగర్‌లో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ ఇళ్ల ముందుకు వచ్చిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు కాలనీ వాసులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా తాను చేపట్టిన అభివృద్ధి పనులను వివరించిన మంత్రికి ఓటర్లు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

**పార్టీ కార్యాలయం ప్రారంభం.. భారీగా చేరికలు..**

అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి సహకారంతో బీఆర్‌ఎస్ నాయకుడు కుల్వంత్‌సింగ్ (టిల్లూ భాయ్) ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ డివిజన్ ఎన్నికల కార్యాలయాన్ని మంత్రి తలసాని ఆదివారం మధ్యాహ్నం


అమీర్‌పేట్‌లో బీఆర్‌ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

ప్రారంభించారు. అనంతరం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.హనుమంతరావు, సంతోష్ మణికుమార్ ఆధ్వర్యంలో యువకుల పెద్దసంఖ్యలో మంత్రి తలసాని సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్ మాట్లాడుతూ యువకుల చేరికలతో పార్టీకి నూతనోత్తేజం వచ్చినట్లయిందన్నారు. ప్రచార కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ మాజీ సభ్యులు సర్దార్ సురిందర్‌సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు దాడి ప్రవీణ్‌రెడ్డి, వి.కరుణాకర్‌రెడ్డి, షాబాద్ సత్యనారాయణతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**అభివృద్ధిని కీర్తించిన రిటైర్డ్ ఉద్యోగి**

1950 దశకంలో నేను సనత్‌నగర్‌కు వచ్చాను. గత తొమ్మిదేళ్ల కాలంలో సనత్‌నగర్‌లో జరిగిన అభివృద్ధి తీరు అద్భుతం.. అంటూ సనత్‌నగర్ ఎస్‌ఆర్‌టి 888కు చెందిన ఉమ్మడి ఏపీ ఔషధ మండలి రిటైర్డ్ ఉన్నతోద్యోగి యతిరాజు పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా తన నివాసానికి వచ్చిన మంత్రి తలసానితో ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు భారీ రిజర్వాయర్ నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. ఆర్‌యూబీ నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చొరవ తీసుకుంటానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

## తలసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



బన్సీలాల్‌పేట్, నవంబర్ 5: సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతుగా భోలక్‌పూర్‌లో ఆదివారం మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఏసూరి మహేశ్,ఎం.మహేందర్, గురుమూర్తి, జనార్దన్, శ్రీరాములు, యశోద తదితరులు పాల్గొన్నారు.



అదేవిధంగా బోయిగూడలోని గొల్లకొమురయ్య కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌కే మద్దతు ఇవ్వాలని కాలనీలో ఏకగ్రీవంగా తీర్మానం చేశామని కాలనీ అధ్యక్షుడు కేఎమ్.కృష్ణ, కార్యదర్శి నర్సింగ్‌రావు వినోద్, జనార్దన్, చంద్రకళ, మాలతీ తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు బాల్‌రాజ్ యాదవ్, కుమార్ యాదవ్, దేశపాక శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, వెంకటరమణ పాల్గొన్నారు.


## బేగంపేటలో..



బేగంపేట్, నవంబర్ 5: రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్ సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా ఆదివారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 400 వందలకే సిలిండర్ అందించనున్నట్లు బీఆర్‌ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించారు. సనత్‌నగర్‌లో తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేపట్టిన అభివృద్ధిని తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అదేవిధంగా బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి ఇంటింటి ప్రచారం చేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తొమ్మిదేండ్ల కాలంలో మంత్రి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. ఆదివారం బేగంపేట్‌లోని పాటిగడ్డ ఏరియాలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీహరి, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులకు రాజకీయ అవకాశాలు బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

**● ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**


ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్/బన్సీలాల్‌పేట్, నవంబర్ 5: ఆధ్యాత్మిక, సేవా గుణాలు కలిగిన ఆర్యవైశ్యులకు రాజకీయంగా బీఆర్‌ఎస్ తగిన అవకాశాలిచ్చి ప్రోత్సహిస్తున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆధ్యాత్మిక, సేవా భావాలు కలిగిన ఆర్యవైశ్యులకు నియోజకవర్గంలోని దేవాలయాల పాలక మండళ్లలో సముచిత స్థానాలు కల్పించామన్నారు. ఆదివారం బేగంపేట్‌లోని హోటల్ హరిత ప్లాజాలో జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హాజరై మాట్లాడారు. బల్కంపేట ఎల్లమ్మ


సమ్మేళనంలో పాల్గొన్న మహిళలు

దేవాలయ పాలక మండలి సభ్యుడిగా బండారు సుబ్బారావు ఆలయంలో తీర్చిదిద్దిన అద్దాల మండపం భక్తుల హృదయాలను హత్తుకుందన్నారు. ఆర్యవైశ్యులు తమ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించాలని, ఇందుకు తన సహకారం ఉంటుందని తెలిపారు. ఆర్యవైశ్యులకు అన్ని విధాలా అండగా నిలుస్తున్న బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంఘం ప్రముఖులు మాట్లాడుతూ మంత్రి తలసాని గెలుపునకు తమ శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

**విద్యావంతులు విజ్ఞతతో ఓటు వేయాలి**

విద్యావంతులు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ఎన్నికల రోజున విజ్ఞతతో ఓటు వేసి అద్భుతమైన పాలన అందిస్తున్న బీఆర్‌ఎస్‌కు మద్దతు పలకాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం పద్మారావునగర్‌లోని బెల్వెదేర్ గార్డెన్స్‌లో అపార్ట్‌మెంట్, కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులతో మంత్రి సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆందరూ గమనించాలన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో ఎల్లప్పుడూ ప్రజల మధ్యన ఉండే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాము స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్‌కే మద్దతు ఇస్తామని సభకు హాజరైన వారు ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, బీఆర్‌ఎస్ పద్మారావునగర్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కార్యదర్శి ఎం.మహేందర్, శ్రీకాంత్‌రెడ్డి, బెల్వెదేర్ గార్డెన్స్ అధ్యక్షుడు మిట్టపల్లి జగ్గయ్య, అంబరీశ్, వివిధకాలనీలు, అపార్ట్‌మెంట్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



పద్మారావునగర్‌లో మాట్లాడుతున్న సాయికిరణ్ యాదవ్